94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

త్వరలో మీముందుకు రానున్న 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624
కె.ఆర్ : 92477 28864

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

కేవలం 1000 రూపాయలకే

విజయవాడ బందర్ రోడ్డులో ఆధునిక సౌకర్యాలతో ఏసి మీటింగ్ హాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం 1000 రూపాయలకే ఇందులో 60 మందితో సమావేశాలు జరుపుకోవచ్చును.
ఫోన్: 94406 62699

అమరావతి సంపుటి : 4 సంచిక : 51, పేజీలు 4, వెల: రూ. 2.00 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక | సోమవారం 23 - ఆదివారం 29 సెప్టెంబర్, 2019
Amaravati Volume : 4 Issue : 51, Pages 4, Rate : 2.00 | ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY | Monday 23- Sunday 29 September, 2019

పేజీలు2లో...

మానవ వనరులే మన పెట్టుబడి : మంత్రి గౌతమ్ రెడ్డి

పేజీలు2లో...

మ్యాక్స్ ఇన్ ఫ్రాకు పోలవరం పగ్గాలు

పేజీలు3లో...

భిక్షాటన నుంచి సెలబ్రిటీ వరకు

పేజీలు4లో...

పీఎస్ఏ చట్టంతో ఫారూక్ అబ్దుల్లా నిర్బంధం

ఏపీ ఈఆర్‌సీ చైర్మన్‌గా రిటైర్డ్ జస్టిస్ నాగార్జునరెడ్డి

రాజధాని వార్తలు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపీ ఈఆర్‌సీ) చైర్మన్‌గా ఉమ్మడి హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ నాగార్జునరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అక్టోబర్ 30 నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి.

సీఎం ముఖ్య కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాశ్

రాజధాని వార్తలు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యకార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాశ్ నియమితులయ్యారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్న ఆయనను ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ముగ్గురు ఐఏఎస్‌లను, ఒక ఐఎఫ్ఎస్ అధికారిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ పరిపాలన (రాజకీయ) ముఖ్యకార్యదర్శి ఆర్పీ సిసోడియాను గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సాధారణ పరిపాలన (రాజకీయ) శాఖ ముఖ్యకార్యదర్శి అదనపు బాధ్యలను ప్రవీణ్ కుమార్‌కు అప్పగించారు. అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.ప్రతీప్ కుమార్‌కు పీసీసీఎఫ్ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

- ఈ నెల 25వ తేదీ నాటికి అర్హుల గుర్తింపు ప్రక్రియ పూర్తి
- 30వ తేదీకల్లా ఎంత భూమి కావాలో నిర్ధారణ

రాజధాని వార్తలు, అమరావతి : తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా 25 లక్షల మందికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళిక రూపొందించింది. గ్రామ, వార్డు వలంటీర్లు అర్హుల జాబితాను - మిగతా 2 లో

రాజధాని ప్రజలకు న్యాయం చేయండి

రాజధాని వార్తలు, వెంకటపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లోని రైతు కూలీలకు, ఇళ్లులేని నిరుపేదలకు సత్వర సహాయం చేయాలని బీజేపీ నాయకుడు గాదె నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు కూలీలుగా అర్హులైన వారికి పెన్షన్ అందటంలేదని, అలాగే నిరుపేలకు అన్యాయం జరగకుండా అందరికీ ఇళ్లు లేదా ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే రాజధాని ప్రాంతంలో ఉన్న ఎసైన్డ్ భూములకు సమగ్ర సర్వే జరపాలన్నారు. రాజధాని ప్రాంతంలో గత ప్రభుత్వం చెరువులను, డొంకలను తమ తాబేదారులకు కట్టబెట్టి భూసమీకరణ ద్వారా ప్లాట్లు పొందారన్నారు. ఇవన్నీ విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సీఎం జగన్ - రచ్చబండ

సీఎం జగన్ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 13 జిల్లాల్లో పర్యటించడానికి అవసరమైన షెడ్యూల్ ఖరారు చేసే పనిలో ఉన్నారు.

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మరో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఆయన తండ్రి, దివంగత సీఎం వైఎస్ఆర్ తరహాలో రాష్ట్రవ్యాప్త పర్యటనలకు సిద్ధమవుతున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి సీఎం జగన్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షించడానికి ఏర్పాటుచేసిన కార్యక్రమమే ఈ రచ్చబండ. గతంలో చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరిన వైఎస్ ప్రమాదంలో మృతిచెందారు. వాతావరణం అనుకూలించకపోవడంతో కర్నూలు జిల్లా ఆత్మకూరు సమీపంలో నల్లమల అడవుల్లో హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో వైఎస్ కన్నుమూశారు. దీంతో ఆ కార్యక్రమం అక్కడే అలాగే ఆగిపోయింది. దీంతో తన తండ్రి ప్రారంభించి అర్ధంతరంగా ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని జగన్ పున: ప్రారంభించబోతున్నారు. సీఎం హోదాలో ఆయన రచ్చబండను నిర్వహించబోతున్నారు. వచ్చేనెల 2 నుంచి జగన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలలు కూడా పరిమితమయ్యారు సీఎం జగన్. అన్ని శాఖలు, విభాగ అధిపతులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి క్షణం కూడా తీరిక లేకుండా గడిపారు. సీఎం జగన్ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 13 జిల్లాల్లో పర్యటించడానికి అవసరమైన షెడ్యూల్ ఖరారు చేసే పనిలో ఉన్నారు. ఈ మేరకు అన్నిజిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు సమాచారం అందించి తన పరిపాలన విధి విధానాలు తీసుకుంటున్న నిర్ణయాలు, గ్రామ వాలంటీర్ల పనితీరు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాల్ని సేకరించడంతో పాటు పాలనా విధానాలను మెరుగుపరుచు కోవడానికి అవసరమైన సూచనలు సలహాలు సైతం స్వీకరించడానికి సీఎం సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 2 వైఎస్ జయంతి రోజునే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని జగన్ అనుకున్నా.. కొన్ని పరిస్థితుల వల్ల అది కాస్త కుదరలేదు. దీంతో గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 నుంచి సీఎం జగన్ రచ్చబండను ప్రారంభిం చాలనుకుంటున్నారు.

నంద్యాలలో సీఎం జగన్ ఏరియల్ సర్వే

రాజధాని వార్తలు, కర్నూలు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం కర్నూలు జిల్లా ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, మహానంది ప్రాంతాల్లో పర్యటించి ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావం, సహాయ చర్యలు, పునరావాసంపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

గత ఐదు రోజులుగా నంద్యాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటికి తోడు నల్లమలలోని ఫారెస్ట్ అడవుల్లో భారీ వర్షాలు కురుస్తుండటం, ఆ నీరు నంద్యాల పట్టణంలోని శ్యామకాల్వ, మద్దిలేరువాగు, కుందూకు చేరుకుంది. దీంతో నంద్యాల పట్టణాన్ని వరదనీరు చుట్టుముట్టింది. పట్టణంలోని శ్యామకాల్వ, మద్దిలేరువాగు, కుందూనది ఉప్పొంగి ప్రవహించడంతో పీవీనగర్, హరిజనపేట, అరుంధతినగర్, బైటిపేట, ఘట్టాల్‌నగర్, గాంధీనగర్, బొగ్గులైన్, గుడిపాటిగడ్డ, సలీంనగర్, శ్యాంనగర్, టీచర్స్‌కాలనీ, విశ్వనగర్, ఎన్‌జీఓ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, హౌసింగ్‌బోర్డు, తదితర కాలనీలు జలమయమయ్యాయి. పైనుంచి వస్తున్న వరదనీరు అంతా నంద్యాలలోని కుందూనదిలో కలుస్తుండటంతో నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. మద్దిలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పీవీనగర్, హరిజనపేటను నీళ్లు చుట్టు ముట్టాయి.

ముంపు ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

ముంపు ప్రాంతాల్లో మంత్రులు బొత్స సత్యనారాయణ, జయరాం పర్యటించారు. మహానంది మండలం గాజులపల్లెలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుకున్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి బొత్స అన్నారు. మంత్రుల వెంట ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఉన్నారు.

మహారాష్ట్ర, హర్యానాలో మోగిన ఎన్నికల నగారా

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఎన్నికల నిర్వహణ విషయమై సెప్టెంబరు 27న నోటిఫికేషన్ విడుదల చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి సునీల్ అరోరా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నవంబరు 2న హర్యానా అసెంబ్లీ గడువు, మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 9న ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు, మహారాష్ట్రలోని 288 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఇరు రాష్ట్రాల్లోనూ ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 27 మొదలై.. అక్టోబరు 4 నాటికి ముగుస్తుందని తెలిపారు. అక్టోబరు 21న పోలింగ్ జరుగుతుం దని.. అదే నెల 24 కౌంటింగ్ ఉంటుందని వెల్లడించారు. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు.

టెడ్ఎక్స్ వి.ఐ.టి-ఏ.పి-2019

రాజధాని వార్తలు, అమరావతి : వి.ఐ.టి.-ఏ.పి. విశ్వ విద్యాలయంలో ది.15.09.2019 (ఆదివారం) టెడ్ఎక్స్.ఐ.టి.-ఏ.పి. 2019 కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి అనేక రంగాలకి చెందిన ప్రముఖులు హాజరై తమ ఉపన్యాసాల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. టెడ్ఎక్స్ (TEDx) అనేది అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా అనేక రంగాలకి చెందిన ప్రముఖులు తమ జీవిత అనుభవాలను, సాధించిన ప్రగ్రతి, ఇతర అంశాలను టెడ్ఎక్స్ వేదిక ద్వారా పంచుకొని ఎదుటివారికి స్ఫూర్తి ప్రధాతలుగా నిలుస్తారు.

వి.ఐ.టి.-ఏ.పి. విశ్వ విద్యాలయంలో జరిగిన టెడ్ఎక్స్ వి.ఐ.టి.-ఏ.పి. 2019 కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.

1. అభిషేక్ వాసుదేవ్ (ప్రొఫెషనల్ మోటార్ సైకిల్ రేసర్ 2. భూమిక భాటియా (పొర్ట్రెట్ ఫోటోగ్రాఫర్) 3. డయానా పున్‌డోల్ (ఫార్ములా 4 రేసర్) 4. అయ్యర్ ఫిల్టర్ కాఫీ (సచిన్ అయ్యర్, పుష్కర్ రవీంద్ర, రుశిల్ మిశ్ర, డెన్నిస్ డే) - ఇండి రాక్ బ్యాండ్ 5. మంజుల అనగాని (పద్మ శ్రీ అవార్డీ, గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్, కో ఫౌండర్ ప్రత్యూష స్వచ్ఛంద సంస్థ) 6. నితీష్ కుమార్ (అటవీ శాఖ అధికారి) 7. శ్రీ ప్రియతం (Caricature Illustrator, Portrait Illustrator) 8. కట్ల సందీప్ రెడ్డి (ఫుడ్ ఎంటర్ ప్రెన్యూర్) 9. శ్రీకాంత్ శ్రీనివాస్ (సీనియర్ డైరెక్టర్, నాస్కాం) 10.వివియన్ అంబ్రోస్ (అండర్ వాటర్ ఫోటోగ్రాఫర్, ఎక్స్పర్ట్ ఫిలిం మేకర్)

ఈ కార్యక్రమంలో వి.ఐ.టి.-ఏ.పి విశ్వవిద్యాలయ ఉప కులపతి డా|| డి. శుభాకర్, రిజిస్ట్రార్ డా || సి.యల్.వి. శివకుమార్, టెడ్ఎక్స్ వి.ఐ.టి.-ఏ.పి. 2019 ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్॥ సమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతం రాయపూడిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద వాన నీరు

రాజధాని ప్రాంతం రాయపూడిలో బట్టిలలో నిలిచిన నీరు

రాజధాని ప్రాంతం రాయపూడిలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం చుట్టూ నీటి నిల్వ

చంద్రబాబుకు షాక్

వారంలోగా ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు

రాజధాని వార్తలు, అమరావతి : ఇంటిలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న డ్రెస్సింగ్ రూమ్, స్విమ్మింగ్ పూల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారన్నారు. అమరావతిలో చంద్రబాబు ఉన్న ఇంటికి మరోసారి అధికారులు నోటీసులు అందించారు. చంద్రబాబు ఉంటున్న ఇంటి గోడకు సీఆర్డీఏ అధికారులు నోటీసులు అతికించారు. లింగమనేని పేరుతో సీఆర్డీఏ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలోగా చంద్రబాబు ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు అధికారులు. గతంలో ఇచ్చిన నోటీసుల వివరాల్ని కూడా ప్రస్తుతం ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులకు ఇంటి యజమాని లింగమనేని ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదన్నారు. ఇంటిలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న డ్రెస్సింగ్ రూమ్, స్విమ్మింగ్ పూల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారన్నారు. దీంతో చంద్రబాబు ఉంటున్న ఇల్లు అక్రమ కట్టడమని నిర్ధారణకు వచ్చామంటూ సీఆర్డీఏ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంటిని శుక్రవారం సాయంత్రం నోటీసులు అంటించారు. అయితే కరకట్ట వెంబడి ఇళ్లు నిర్మించికున్న మిగిలినవాళ్లు మాత్రం హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. సీఆర్డీయే చట్టానికి వ్యతిరేకంగా ఉంది కాబట్టి ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు చెబుతున్నారు. మరి తాజాగా ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటీసులపై అటు లింగమనేని చంద్రబాబు ఏ విధంగా స్పందిస్తారనేది చూడాలి.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టర్లు కావలేను, సంప్రదించండి
ఫోన్ : 9440662699, 7680994755

రాజధాని వార్తలు - సోషల్ మీడియా

గోదావరిలో కొట్టుకుపోతున్నవారిని కాపాడి, ఒడ్డుకు చేర్చి మానవత్వాన్ని చాటుకున్న అడవి బిడ్డలు....

ప్రమాదం ఎవరికో జరిగింది కదా అని ఊరికే ఉండలేదు.. మనకెందుకులే అని వారి దారి వారు చూసుకోలేదు ఘటన జరిగిన వెంటనే నదిలోకి దూకి ప్రమాదంలో ఉన్న వారిని తమ శక్తి కొద్దీ కాపాడారు...

ఆంధ్ర నగరి పుస్తక పరిచయ సభలో శ్రీ పద్మా హెల్ట్ గారితో సాహితీమిత్రులసంబరం



రాజధాని వార్తలు కథనం

ఏపీ రాష్ట్ర రాజధాని

మ్యాక్స్ ఇన్ ఫ్రాకు పోలవరం పగ్గాలు

రివర్స్ టెండరింగ్‌లో జగన్ సక్సెస్

రాజధాని వార్తలు, అమరావతి : "రివర్స్ టెండరింగ్" ఈ పేరు చెబితే ఏపీలో ప్రతిపక్షాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా నిన్న మొన్నటి వరకూ నిప్పులు చెరిగాయి. ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టులో రివర్స్ టెండరింగ్ చేపడితే ప్రాజెక్ట్ను వ్యయం భారీగా పెరిగిపోవడంతో పాటు నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియనంత ఆలస్యమవుతుందంటూ ఏకంగా కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర షెకావత్ కూడా తేల్చేశారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ అయితే రివర్స్ టెండరింగ్ ఏమాత్రం సమంజసం కాదని కుండబద్దలు కొట్టింది. చంద్రబాబు అయితే పోలవరంలో తనకు నచ్చిన కాంట్రాక్టర్ కు పనులు అప్పగించేందుకే ఈ ప్రక్రియ చేపట్టారని నిన్న దుమ్మెత్తిపోశారు. కానీ జగన్ సర్కారు ఈ వాదనలన్నీ ఒట్టి అసత్యాలే అని నిరూపించింది.పోలవరం ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం తొలి అడుగు ఘనంగా వేసింది. 65వ నంబరు ప్యాకేజీ పనుల్లో నిర్వహించిన రివర్స్ టెండరింగ్ లో ఏకంగా 58.53 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఆదా చేయడమే కాకుండా గతంలో పనులు తీసుకున్న కాంట్రాక్టర్ కే పనులు అప్పగించడం ద్వారా కొత్త రికార్డు స్ పృష్టించింది. అంటే కాంట్రాక్టు సంస్థ మ్యాక్స్ ఇన్ ఫ్రా మెడలు వంచి అదే పనిని వారికే అప్పగించడంతో పాటు కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కాపాడగలిగింది. కేవలం ఒక్క ప్యాకేజీలోనే దాదాపు 60 కోట్ల రూపాయలు మిగిలితే మొత్తం ప్రాజెక్టు వ్యయంలో వందల కోట్ల రూపాయలు మిగిల్చేందుకు అవకాశం ఉందని నిన్నటి రివర్స్ టెండరింగ్ ప్రక్రియ ద్వారా స్పష్టంగా చెప్పినట్లయింది. ఇప్పుడు పోలవరం ప్రధాన ప్రాజెక్టు పనుల్లో ఇదే రివర్స్ టెండరింగ్ అమలయితే ఎన్ని కోట్లు మిగులుతాయో అని నిపుణులు సైతం ఎదురు చూడాల్సిన పరిస్థితి. నిన్న విపక్ష నేత చంద్రబాబు వ్యాఖ్యలను గమనించినా, గతంలో కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ మాటలు పరిశీలించినా, పోలవరం ప్రాజెక్టు అథారిటీ హెచ్చరికలను నిశితంగా చూసినా పోలవరంలో రివర్స్ టెండరింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని అనిపించింది. కానీ తొలి అడుగులోనే జగన్ ప్రభుత్వం అన్ని అనుమానాలను పటాపంచలు చేసింది. పక్కా ప్రణాళిక, చిత్తశుద్ధి ఉంటే ఎంతటి ఇబ్బందులైనా అధిగమించవచ్చని నిరూపించింది. నిన్నటి రివర్స్ టెండరింగ్ ప్రక్రియ ఓసారి గమనిస్తే గతంలో నిర్ధారించిన 274 కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని బిడ్డింగ్ సంస్థల ముందుంచి తమ ధరలను కోట్ చేయాలని జలవనరుల శాఖ కోరింది. అంటే 274 కోట్ల రూపాయల కంటే తక్కువగా కోట్ చేసిన వారికి మాత్రమే పనులు అప్పగించడం జరుగుతుంది. ఇలాంటి దశలో గత కాంట్రాక్టరు మ్యాక్స్ ఇన్ ఫ్రా సంస్థ 260 కోట్ల రూపాయలు కోట్ చేసింది. మిగతా ఐదు సంస్థలు ఇంతకంటే ఎక్కువ ధరనే కోట్ చేశాయి. అయితే ఈ వివరాలను వెల్లడించకుండా మధ్యాహ్నం మరోసారి రివర్స్ ఆక్షన్ నిర్వహించిన అధికారులు... ఉదయం కంటే తక్కువకు కోట్ చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని మరోసారి బిడ్డర్లను కోరారు. దీంతో వారు ఆలోచనలో పడ్డారు. చివరికి తొలుత 260 కోట్లకు పని పూర్తి చేస్తామన్న మ్యాక్స్ ఇన్ ఫ్రా సంస్థ ఈసారి 231.47 కోట్లకు పూర్తి చేసేలా ముందుకొచ్చింది.తాజా ప్రక్రియతో రివర్స్ టెండరింగ్ లో ఏదో జరిగిపోతోందన్న అనుమానాలను, భయాలను నివృత్తి చేయడంలో జగన్ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే కనిపిస్తోంది. ప్రస్తుతం 65వ ప్యాకేజీలో భాగంగా ఎడమకాలువను ప్రధాన ప్రాజెక్టుతో అనుసంధానించే పనులు అప్పగించిన ప్రభుత్వం.. త్వరలో మిగతా పనులను కూడా ఇదే తరహాలో అప్పగించేందుకు సిద్ధమవుతోంది. అయితే గతంలో పనులు తీసుకున్న సంస్థ అంతకంటే తక్కువకు కోట్ చేసి మరీ పనులు దక్కించుకోవడం రికార్డుగా చెప్పవచ్చు.

మానవ వనరులే మన పెట్టుబడి : మంత్రి గౌతమ్ రెడ్డి

- సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను పెంచుతాం
- విద్యుత్ వాహన రంగానికి అధిక ప్రాధాన్యం
- నాణ్యమైన పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కేంద్రంతో చర్చిస్తున్నాం
- పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ లో అపార అవకాశాలు
- వాణిజ్య రంగంపై దృష్టి కేంద్రీకరించి ఆర్థికాభివృద్ధి సాధిస్తాం

రాజధాని వార్తలు, విశాఖపట్నం : రాష్ట్రాన్ని పరిశ్రమలకు కేంద్రస్థానంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. బుధవారం విశాఖపట్నంలోని తాజ్ గేట్ వే హోటల్ లో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన కాన్సులేట్ బిజినెస్ మీట్ కు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. ముఖ్యంగా వాణిజ్య రంగంలో రాణించిన నాడే రాష్ట్రం ఆర్థికంగా అభివ ృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాభివ ృద్ధిపట్ల ఉన్న ఆలోచనలకు తగ్గ ఆచరణాత్మక కార్యక్రమాలతో పారిశ్రామికరంగంలో రాష్ట్రాన్ని ముందుండేలా తీర్చిదిద్దుతామన్నారు. రొయ్యలు, సముద్ర ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, వస్త్రరంగాల్లో ఎగుమతులు పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రి అన్నారు. నాణ్యమైన పరీక్షా కేంద్రాల అవసరం రాష్ట్రంలో ఉందన్నారు. పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కేంద్రంతో చర్చలు జరుపుతున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంతగా మన రాష్ట్రంలో అపారమైన నైపుణ్యత కలిగిన మానవ వనరులు ఉన్నాయని, వారిని సక్రమంగా వినియోగించు కుంటే పెట్టుబడులు వాటంతటవే వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మానవ వనరులను వినియోగించుకుంటూ అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇప్పించి ప్రపంచంలో మేటిగా తయారు చేస్తామన్నారు. పరిశ్రమలకు సులువుగా అనుమతులు వచ్చే విధంగా త్వరలోనే పారదర్శక పాలసీ విధానాన్ని తీసుకువస్తామని మంత్రి చెప్పారు.

ఆటోమొబైల్ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వాహనాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తామని మంత్రి మేకపాటి వెల్లడించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎలక్ట్రిల్ వాహనాలకు సంబంధించిన నూతన పాలసీ తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలో నీటి వనరులు వినియోగించుకుంటూ ప్రరిశ్రమల అభివ ృద్ధికి బాటలు వేస్తామన్నారు. జిల్లాల వారిగా ఆయా పరిశ్రమలకు అనువైన, కావలిసిన భూమిని సమకూర్చి, మౌలిక వసతులు కల్పించి పరిశ్రమలు తరలివచ్చేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ వై.వీ సుబ్బారెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నరసాపురం ఎంపీ రఘురామకృష్ణం రాజు, ఏపీ చాంబర్స్ అధ్యక్షులు జి.సాంబశివరావు, వివిధ దేశాల కాన్సులేట్లు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

రివర్స్ టెండరింగ్ సక్సెస్ : దేశానికి ఆదర్శంగా సీఎం జగన్

- ఈ ప్రక్రియ ద్వారా రూ. 58 కోట్లు ఆదా అయ్యాయి
- చంద్రబాబు ఇకనైన చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్

రాజధాని వార్తలు, అమరావతి : దేశంలోనే మొట్టమొదటి రివర్స్ టెండరింగ్ సక్సెస్ అయిందని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనుల్లో రివర్స్ టెండర్ల ద్వారా గతం కంటే 20.33 శాతం మిగులు లభించిందని, మొత్తం రూ. 290 కోట్ల పనుల్లో దాదాపు రూ. 58 కోట్లు ఖజానాకు ఆదా అయ్యాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మరిన్ని టెండర్లలో రివర్స్ టెండరింగ్ అమలుచేస్తామని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రివర్స్ టెండర్లలో విజయం సాధించి.. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.

మాజీ సీఎం చంద్రబాబు తన హయాంలో మాక్స్ ఇన్‌ఫ్రా కంపెనీకి ఈ పనులు కట్టబెట్టారని, ఇప్పుడు అదే కంపెనీ వాళ్లు 15.7 శాతం తక్కువ ధరకు టెండర్లు వేసి.. ఈ పనులను సొంతం చేసుకున్నారని మంత్రి వివరించారు. ప్రాజెక్టు పనులు అత్యంత పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో జ్యూడిషియల్ ప్రివ్యూ తీసుకువచ్చామని ఆయన తెలిపారు. నవంబర్‌లోపు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. గత చంద్రబాబు సర్కారు ప్రాజెక్టు పనుల్లో కమీషన్లు తీసుకోవడంపై పెట్టిన శ్రద్ధ.. ముంపు బాధితులను ఆదుకోవడంపై చూపించలేదని, బాధితులుకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు 20వేల ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. రూ. 300 కోట్ల పనుల్లో రూ. 60 కోట్లు ఆదా అయిందని, ఈ లెక్కన గత ప్రభుత్వం ఎంత దోపిడీ చేసిందో తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

టెండర్లలో ఎవరైనా పాల్గొనే అవకాశం ఉందని, కానీ ప్రభుత్వానికి కావాల్సిన వారికే టెండర్లు కట్టబెట్టారని చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తప్పుబట్టారు. ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న నేపథ్యంలో అవినీతిరహితంగా, అత్యంత పారదర్శకంగా పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

గతంలో అడ్డంగా దోచున్నవాళ్లే.. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నేతలపై మంత్రి అనిల్‌కుమార్ మండిపడ్డారు. చంద్రబాబుకు వయసు పైబడుతోందని, ఆయన ఇకనైనా చిల్లర, చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ, ఉద్యోగాల విషయంలోనూ ఆయన చీప్‌గా ఆరోపిస్తున్నారని దుయ్యబట్టారు. '70 ఏళ్ళు వచ్చాయి.. గత 40 ఏళ్లలో ఎన్నో దుర్మాగాలు చేశావు.. ఇప్పటికీనా బుద్ధి మార్చుకో' అని బాబుకు సూచించారు. ఇలాగే ప్రవర్తిస్తే.. భవిష్యత్తులో చంద్రబాబు రాజకీయ మనుగడ కూడా కోల్పోతారని హెచ్చరించారు. వేలకోట్ల రూపాయలు ఆదా చేసేందుకు అన్ని నిర్మాణాల్లోనూ రివర్స్ టెండర్లు అమలు చేస్తామని చెప్పారు. దేవుడు తమవైపు ఉన్నాడని, అందుకే రాష్ట్రమంతా వర్షాలతో పచ్చగా ఉందని, ప్రాజెక్టులన్నీ నిండుగా ఉన్నాయని పేర్కొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన టీటీడీ చైర్మన్, ఈఓ

రాజధాని వార్తలు, తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో ఏవీ ధర్మారెడ్డిలు కలిశారు. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసిన వారు తిరుమల బ్రహ్మోత్సవాలకు ఆయన్ని ఆహ్వానించారు. ఈ నెల 30నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనుండగా, మొదటిరోజున ముఖ్యమంత్రి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించకున్నారు.

డీఎస్సీ ప్రొవిజినల్ సెలక్షన్ అభ్యర్థుల జాబితా

23 నుంచి 25 వరకు డీఎస్సీ 'అభ్యర్థుల' ధ్రువపత్రాల పరిశీలన

రాజధాని వార్తలు, అమరావతి : డీఎస్సీ-2018 ప్రొవిజినల్ సెలక్షన్ జాబితాలో ఉన్న పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్లు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్

టీచర్ అభ్యర్థుల వివరాలను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. వీటిని https://schooledu.ap.gov.in/ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కె.సంధ్యారాణి తెలిపారు. ప్రొవిజనల్ సెలక్షన్ జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈనెల 21, 22 తేదీల్లో తమ సర్టిఫికెట్లను వెబ్‌సైట్లో తప్పకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 23న పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్ అభ్యర్థుల సర్టిఫికెట్లను, సెప్టెంబర్ 24, 25 తేదీల్లో ట్రయిన్డ్ గ్రాడ్యుయేషన్ టీచర్ అభ్యర్థుల సర్టిఫికేట్లను వెరిఫికేషన్ చేస్తామని చెప్పారు. మొదటి ప్రొవిజినల్ సెలక్షన్ లిస్ట్ ప్రకారం ఉద్యోగ అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వివరించారు.

జగన్మాత దుర్గమ్మకు కాసులపేరు బహూకరణ

రాజధాని వార్తలు, ఇంద్రకీలాద్రి : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులు 135 గ్రాముల బంగారు లక్ష్మీ కాసుల పేరును అందజేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం చేయించారు. వారు తొలుత కాసులపేరును అమ్మవారి విగ్రహం వద్ద ఉంచి పూజ చేశారు. 62 లక్ష్మీకాసులు, 142 తెలుపు రాళ్లు, 2ఎరుపు రాళ్లతో కూడిన కాసులపేరును శంకరరావు దంపతులు దేవస్థానం ఈవో సురేష్‌బాబుకు అందజేశారు. దాత కుటుంబానికి ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దసరా ఉత్సవాల్లో కాసులపేరును అలంకరించాలని దాత కుటుంబ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

'ముసాయిదా విద్యావిధానాన్ని పూర్తిగా అంగీకరించడం లేదు'

ఢిల్లీ: చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'అమ్మఒడి' కార్యక్రమాన్ని ప్రారంభించారని ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆయన శనివారం నూతన విద్యా విధానం ముసాయిదాపై ఏపీ ప్రభుత్వం తరఫున పలు సూచనలు అందజేశారు. 'అమ్మ ఒడి' పథకాన్ని సమావేశంలో వివరిస్తూ.. ఈ పథకంలో 43 లక్షల మంది తల్లులు ఉన్నారని, ఒక్కో తల్లికి రూ.15 వేల చొప్పున ఏడాదికి ఆరు వందల కోట్ల రూపాయలకు పైగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ సాయం చేయాలని ఆయన కోరారు. ఇందులో విద్యార్థుల ఓట్ల రేట్లు తగ్గుతాయని, ఉన్నత విద్యను బలోపేతం చేసేందుకు రూ. 5 వేల కోట్ల నిధులు కావాలని ముసాయిదాకు విజ్ఞప్తి చేశారు. మూడో తరగతి నుంచి కంప్యూటర్ బోధన జరిగేలా ఉండాలని సూచనలు చేస్తూ.. టెక్నాలజీని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలి తెలిపారు. ప్రైవేటు టీచర్ల స్థితిగతులు మెరుగుపరిచేందుకు ఒక పాలసీ రావాలని.. ప్రైవేటు పాఠశాలల కోసం ప్రత్యేకంగా ఒక కమిషన్ కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ వలె 'ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్' కూడా ఏర్పాటు చేయాలన్నారు.

ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

వైఎస్ఆర్ రైతు భరోసా పథకం అమలు

రాజధాని వార్తలు, అమరావతి : వైఎస్ఆర్ రైతు భరోసా మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రధాని కిసాన్ యోజన కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఏడాదికి రూ.12,500 ఆర్థిక సాయం చేయనున్నట్లు సీఎం జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. వైఎస్ఆర్ రైతు భరోసా మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రధాని కిసాన్ యోజన కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఏడాదికి రూ.12,500 ఆర్థిక సాయం చేయనున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు. వచ్చే నెల 15న ప్రారంభం కానున్న ఈ పథకానికి కనీసం ఒక ఎకరా భూమి ఉన్న వారు అర్హులు. సాధారణ రైతులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులకూ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. పథకం విధివిధానాలకు సంబంధించి వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ అరుణ్‌కుమార్ సమర్పించిన లేఖను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి వాటికి ఆమోదం తెలిపింది.

అర్హతలు

1. ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు కూడా రైతు భరోసా పథకం వర్తిస్తుంది. అయితే, ఉద్యాన పంటలు కనీసం ఎకరా భూమి సాగులో ఉండాల్సిందే.
2. ఒక యజమానికి ఒకరికి మించి కౌలుదారులుంటే ఒకరికి మాత్రమే పథకం వర్తిస్తుంది. ఈ విషయంలో.. ఒకరికి మించి కౌలుదారులుంటే ఎస్టీలకు ప్రాధాన్యం కల్పిస్తారు. ఆ తర్వాత ఎస్సీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తారు.
3. కూరగాయలు, పువ్వులు, పశువుల మేత కోసం కనీసం అర ఎకరా భూమి సాగు చేస్తూ ఉండాలి.
4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయాన్ని బట్టి పథకాన్ని వర్తింపజేస్తారు.

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించి, సమర్పించిన తర్వాత దానిని గ్రామసభలో చదివి వినిపించాలని ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. జాబితా నుంచి అనర్హులను తొలగించాలని, అర్హుల పేర్లు లేకపోతే గ్రామసభలో చర్చించి చేర్పించాలని పేర్కొన్నారు. ఇందుకు షెడ్యూల్‌ను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. "లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సెప్టెంబర్ 25వ తేదీలోగా పూర్తి చేయాలి. 30వ తేదీలోగా ఎక్కడ ఎంత భూమి కావాలో ఖరారు చేసి, తదనుగుణంగా నివేదికలు రూపొందించాలి. ఇప్పటికే ఇల్లు లేదా ఇంటి స్థలం పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేస్తే తిరస్కరించాలి. డూప్లికేషన్‌ను నివారించడానికి ఆధార్‌ను జత చేయడం తప్పనిసరి చేయాలి" అని పిల్లి సుభాష్ చంద్రబోస్ పంపిన ఆదేశాల్లో పేర్కొన్నారు.

నేటి నుంచి ఉప ముఖ్యమంత్రి సమీక్షలు

25 లక్షల మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీని సజావుగా పూర్తి చేయడానికి ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు నేటి నుంచి తేదీ నుంచి గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగనాథరాజుతో కలిసి జిల్లాల్లో పర్యటించాలని పిల్లి సుభాష్ చంద్రబోస్ నిర్ణయించుకున్నారు. జిల్లాల్లో పరిస్థితిని సమీక్షించి అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేస్తారు. "నిష్పక్షపాతంగా, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నాం. ఇంత తక్కువ కాలంలో 25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ చేయలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పేదల పట్ల ఉన్న అభిమానానికి, ముందుచూపునకు ఇది నిదర్శనం" అని పిల్లి సుభాష్ చంద్రబోస్ చెప్పారు.

30,152.73 ఎకరాల భూమి గుర్తింపు

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం అధికారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటిదాకా 30,152.73 ఎకరాల భూమిని గుర్తించారు. రాష్ట్రంలో 1,45,72,861 కుటుంబాలుండగా, 1,26,26,879 కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ, వార్డు వాలంటీర్లు సేకరించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. 25,64,897 కుటుంబాల వారు ఇళ్ల స్థలాలు పొందడానికి అర్హులని తాత్కాలికంగా నిర్ణయించారు. 1,00,61,982 కుటుంబాల వారు నివాస స్థలాలు పొందడానికి అనర్హులని తాత్కాలికంగా తేల్చారు. మిగిలిన కుటుంబాల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికాగానే గ్రామసభలు నిర్వహించి, లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు.

ఇందులో అనర్హుల పేర్లు ఉన్నట్లు తేలితే తొలగిస్తారు. అర్హుల పేర్లు జాబితాలో చేరలేదని తేలితే పునఃపరిశీలిస్తారు. అర్హులని తేలితే జాబితాలో చేరుస్తారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఎవరూ ఉండరాదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఇళ్ల స్థలాల పంపిణీకి అవసరమైన భూమిని సమకూర్చే పనిని వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీనాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వచ్చే ఏడాది మార్చి 25న ఉగాది సందర్భంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయనున్నారు.

విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి వైఎస్ జగన్ పెద్దపీట

విశ్వకర్మ జయంతి వేడుకల్లో జంగా కృష్ణమూర్తి

రాజధాని వార్తలు, తాడేపల్లి : విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు.

టీడీపీ నేత శివప్రసాద్ కన్నుమూత

చెన్నై : టీడీపీ సీనియర్ నేత, చిత్తూరు జిల్లా మాజీ ఎంపీ, సినీ నటుడు శివప్రసాద్ (68) కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం మరణించారు.

భిక్షాటన నుంచి సెలబ్రిటీ వరకు

రైల్వేస్టేషన్‌లో పాటలు పాడుతూ బిక్షాటన చేసుకుంటూ బతుకుతున్న రాణు మండల్ అనుకోకుండా పాడిన ఓ పాట ఇంటర్నెట్‌లో సంచలనం అయ్యింది. ఆ పాటనను నెట్‌లో విన్న మ్యూజిక్ కంపోజర్ హిమేష్ రేషమ్మియా ఆశ్చర్యపోయారు. వెంటనే ఆమెను కలిసి ఏకంగా తన సినిమాలో ఆమెతో పాట పాడించాడు. ఆ పాట ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాటలంటే అమితంగా ఇష్టపడే రాణు మండల్ తాజాగా లతా మంగేష్కర్ పాడిన మరో పాటను నెటిజన్ల కోసం పాడారు. అచ్చం లతా మంగేష్కర్ పాడినట్లే పాడటంతో ఆ పాట విని నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అసలు ఇంత చక్కగా ఆమె ఎలా పాడగలుగుతున్నారన్నది అందర్నీ ఆశ్చర్య పరుస్తున్న అంశం. ఆ తాజా పాటను మీరూ వినండి.

ఓ రికార్డింగ్ స్టూడియోకి గెస్ట్‌గా వెళ్లిన రాణు మండల్ వారి కోరిక మేరకు కొన్ని పాటలు పాడింది. ప్రస్తుతం ఆమె చాలా బిజీ అయిపోయింది. రియాలిటీ షోలు, సినిమా ప్లేబ్యాక్‌లకు రమ్మని ఆమెకు ఆఫర్లు వస్తున్నాయి. అక్కడకు వెళ్లాక ఆమెతో పాటలు పాడించుకొని అవి వింటూ ఎంతో ఆనందపడుతున్నారు ప్రజలు. రోజూ ఎంతో మంది ఎన్నో ప్రశ్నలు ఆమెను అడుగుతున్నారు. ఎక్కువ మంది అడిగే ప్రశ్న మాత్రం మీరు ఇంత బాగా ఎలా పాడగలుగుతున్నారు అనే. ప్రస్తుతం రాణు మండల్ అంటే ఇదివరకటి మహిళ కాదు ఇప్పుడు ఆమె వైరల్ సింగర్. ఆమె స్వరం నుంచీ వచ్చే ప్రతీ పాటా వైరల్ అవుతోంది. హిమేష్ రేషమ్మియా తన సినిమా కోసం రాణు మండల్‌తో "తేరీ మేరీ కహానీ" సాంగ్ పాడించారు. ఆ సాంగ్ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఆమె ఓ ట్రెడిషనల్ సెలెబ్రిటీ అయిపోయారు. ఐతే ఆ సాంగ్ పాడినప్పుడు కొంతమంది ఆమె ఆ ఒక్క సాంగే అలా పాడగలరనీ అన్ని పాటలూ ప్రొఫెషనల్ సింగర్స్‌లా పాడలేరనీ విమర్శించారు. ఐతే రాణు మండల్ ఆ విమర్శలకు ఎంతో పాజిటివ్‌గా సమాధానం ఇచ్చారు. తనకు ప్రొఫెషనల్స్‌లా పాడటం రాదనీ, తనకు వచ్చినట్లు మాత్రమే తాను పాడుతున్నానని అన్నారు. అలా తనను తాను గొప్పగా చెప్పుకోకుండా ఆమె ఎంతో హుందాతనాన్ని ప్రదర్శించారు.

తాజాగా రాణు మండల్ పాడిన "పాయ్‌నే కారణ్ వాలీ కవి దోర్తే నేహీ" సాంగ్ నెట్‌లో వైరల్ అయ్యింది. డౌట్ లేదు ఆమె ఇప్పటికే ప్రొఫెషనల్స్‌లా పాడుతున్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని పాటలు పాడి శ్రోతల్ని అలరిస్తారని అనుకోవడంలో ఆశ్చర్యం అక్కర్లేదేమో.

ఒకే వేదికపై మోదీతో ట్రంప్!

22న హ్యూస్టన్‌లో 'హౌదీ మోదీ'

దిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ వారం రోజుల అమెరికా పర్యటన సందర్భంగా ఆయనతో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకే వేదికపై పాల్గొనే అవకాశం ఉంది. 'హౌదీ మోదీ' పేరిట అధిక సంఖ్యలో భారతీయ

అమెరికన్లు హాజరవుతున్న భారీ కార్యక్రమాన్ని ఈ నెల 22న టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉభయ దేశాల మధ్య ఓ వాణిజ్య ఒప్పందాన్ని కూడా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ-కశ్మీర్‌లో 370 అధికరణం రద్దు తర్వాత ఆంక్షల విషయమై అమెరికన్ చట్టసభల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ట్రంప్.. ప్రధాని మోదీకి మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. హౌదీ మోదీ కార్యక్రమానికి దాదాపు 50,000 మంది భారతీయ అమెరికన్లు హాజరవుతారని అంచనా. మోదీ పర్యటనలో భాగంగా న్యూయార్క్ లేదా వాషింగ్టన్‌లో ద్వైపాక్షిక భేటీ కూడా జరిగే అవకాశం ఉంది. ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో మోదీ ఈ నెల 27న ప్రసంగిస్తారు. తర్వాత కొద్దిసేపటికి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతారు. ఈ నెల 28న అమెరికన్ అగ్ర సీఈవోలతో కూడా మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ప్రపంచ స్థాయిలో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటే లక్ష్యం : మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి

- జిల్లాలు, నియోజకవర్గాల వారీ ప్రత్యేకతలు, వనరుల ఆధారంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు
- ఉపాధి కల్పించి కార్మిక శక్తిని పెంచాలి..ప్రపంచం చూపంతా రాష్ట్రం వైపే ఉండాలి
- ముఖ్యమంత్రి లక్ష్యం వచ్చే ఐదేళ్ల కోసం కాదు..భవిష్యత్ తరాల కోసం

రాజధాని వార్తలు, మంగళగిరి, గుంటూరు : ప్రపంచ స్థాయిలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. శు

క్రవారం సాయంత్రం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో 'జాయింట్ స్కిల్ డెవలప్ మెంట్ టాస్క్ ఫోర్స్' పేరుతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటులో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలుండాలన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఆలోచనలని సమావేశంలో అధికారులకు వివరించారు మంత్రి మేకపాటి. రాబోయే ఐదేళ్లకు కాకుండా..ఒక తరం భవిష్యత్ ను నిర్ణయించే స్థాయిలో ప్రపంచస్థాయి శిక్షణ, అనుభవజ్ఞులైన శిక్షకులు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లలో యువతకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అన్నిరంగాలతో భాగస్వామ్యంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న వనరులు, ప్రత్యేకతలను చాటేలా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో నేర్పించే కోర్సులు ఉండాలన్నారు. వ్యవసాయ రంగం, ఫార్మా, ఐ.టీ ,వస్త్ర రంగం ఇలా అన్ని కోర్సులు శిక్షణ లభించేలా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. అన్ని రకాల కోర్సులను నేర్పించేందుకు అవసరమైన శిక్షకులు అందుబాటులో ఉన్నారని మంత్రి అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించిన రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా సహకారం అందిస్తోందని, వాటిని అందిపుచ్చుకునేలా ప్రణాళికలుండాలని మంత్రి స్పష్టం చేశారు.

జాయింట్ స్కిల్ డెవలప్ మెంట్ టాస్క్ ఫోర్స్ పై నవంబర్ చివరికల్లా నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ మాట్లాడుతూ .. నైపుణ్యం లేకే యువత వెనుకబడిపోతుం దని..నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. సాంకేతికతకు పెద్దపీట వేయాలన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకునే విధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఐఐసీ ఛైర్మన్ రోజా, ఏపీఐఐసీ ఈ.డీ ఎం. హరినారాయణ్,పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి రజత్ భార్గవ, పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్దార్థ్ జైన్, ఐ.టీ శాఖ ముఖ్య కార్యదర్శి అనూప్ సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఐ.టీ సలహాదారులు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు హెల్త్‌కార్డులు : సీఎం జగన్

రాజధాని వార్తలు, అమరావతి : రాష్ట్రంలో మూడు మేజర్ పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మచిలీపట్నాన్ని మేజర్ పోర్టుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పశుసంవర్ధక, మత్స్య శాఖలపై

సీఎం జగన్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా మంచినీళ్లపేట సహా రాష్ట్రంలో గుర్తించిన ప్రాంతాల్లో జెట్టీల నిర్మాణాలపై సీఎం అధికారులతో చర్చించారు. వీటి నిర్మాణాలను ప్రణాళికా బద్ధంగా పూర్తిచేయడానికి కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో దాదాపు 12 జెట్టీల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. గుజరాత్‌లో 25వేల తెలుగు మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, వారంతా ఉపాధి లేక వలస వెళ్లారన్న విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వేటకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారిని తిరిగి రాష్ట్రానికి రప్పించే అవకాశాలు ఉంటాయని అధికారులు పేర్కొనడంతో.. ఆ దిశగా అడుగులు వేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. అవినీతికి ఆస్కారం లేకుండా.. పనుల్లో పారదర్శకత ఉండేలా చూసుకోవాలని సూచించారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి పశుసంవర్ధక, మత్సశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ....' చేపలు, రొయ్యలు పెంచుతున్న ప్రాంతాల్లో ల్యాబ్, రైతులకు అవగాహన కల్పించడానికి వర్క్‌షాపుల ఏర్పాటు జనవరి నాటికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. సీడ్, ఫీడ్‌ల్లో కచ్చితంగా నాణ్యత ఉండాలి. ఎక్కడా కూడా కల్తీ ఉండకూడదు. కల్తీ చేసే వారిపై ఉక్కుపాదం మోపండి. ఆక్వా ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాల్లో సంబంధిత రంగానికి చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకున్నారు. వారికి సరైన శిక్షణ ఇచ్చి, రైతులకు మంచి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు.

కవిత్వంతో కరచాలనం

కవుల కలాలు ఆకాశాన్ని నేలకు దింపుతాయ్...సముద్రాన్ని ఉప్పొంగేలా చేస్తాయ్...చల్లని గాలులు వీస్తాయ్...రౌద్రాన్ని పలికిస్తాయ్...రంగల లోకాన్ని పరిచయం చేస్తాయ్...బాధల మీద బలమైన భావాన్ని ఎక్కుపెడతాయ్...మనుషుల్ని ఒక్కటి చేస్తాయి...మనసుల్ని చేరువ చేస్తాయ్...కవిత్వం....ఒక అనిర్వచనీయమైన పదం..ఎవ్వరినైనా కట్టిపడేసే శక్తి ఈ కవిత్వానికి ఉంది...ఎవరైనా సరే కథలు ఎక్కువ కాలం రాయలేకపోవచ్చుమో కాని కవిత్వాన్ని మాత్రం రాయని వారందరంటే అతిశయోక్తి కాదేమో...ఇంతకు ముందు కవిత్వాన్ని నూటికి 25 శాతం మంది మాత్రమే రాశావారు..మిగతా 75 శాతం మంది చదివేవారు..కాని నేడు ఆ శాతం బాగా పెరిగింది...చదివే వారి శాతమూ చాలా పెరిగింది...వారితో పాటు వారి కుటుంబం కూడా కవిత్వాన్ని ఆస్వాదిస్తున్నాయి..కవిత్వం ఎవరినైనా తన పాదాక్రాంతం చేసుకుంటుం ది...కవిత్వానికి, మనిషి మధ్య ఒక అలౌకిక అనుబంధం ఉంది..కన్నీళ్లొచ్చినా, కష్టాలొచ్చినా ఆ లోతుల్లోంచి మనసు బాధననుభ విస్తుంది..ఆ బాధలోంచి వచ్చే ఒక్కో పదం కవిత్వమౌ తుంది... సంతోషమైనా, సరదాయైనా, చెట్టును చూసినా, పిట్టను చూసినా, పసిపిల్ల నవ్వినా, ముసలమ్మ తుమ్మినా కవులు అనుభూతి చెందుతారు..ఆ సన్నివేశాలను ఆస్వాదిస్తారు...అలాంటప్పుడు మనసు స్పందించి కొందరు కవిత్వాన్ని రాస్తారు. కొందరు సీరియస్ పొయెట్రీ వైపు ఎక్కువగా దృష్టి పెడతారు..కొందరు సరదాగా సాగే భావాలతో చురకలంటిస్తూ నొప్పింపక, తానొవ్వక అన్నట్టుగా కవిత్వాన్ని రాస్తారు..ఇంకొందరు ప్రస్తుత పరిస్థితుల మీద, ప్రజల బాధల మీద, వారికి అందని రాయితీల మీద ఇలా వారిని చైతన్యపరిచే కవిత్వాన్ని రాస్తారు.. ఇంకొందరు ఈ ప్రశ్నిస్తున్నట్లు రాస్తుంటారు..మరికొందరు ప్రశ్నలు వేసుకుని, జవాబులూ కూడా అందులోనే కలిపి కవిత్వాన్ని రాస్తారు..ఎవరికి నచ్చిన రీతిలో స్పందించిన మనసును బట్టి కవిత్వాన్ని పాఠకులకు అందిస్తుంటారు. కవులు, రచయితలు, ఆర్టిస్ట్‌లు సామాజిక మాధ్యమాలను ఇటీవలి కాలంలో అందరూ బాగా ఉపయోగించు కుంటున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌గ్రూపులో కవిత్వానికి సంబంధించిన ఎన్నో గ్రూపులు నిరంతరం కవిత్వాన్ని పెంచి పోషిస్తున్నాయ్...స్పాట్ రిప్లై కూడా ఇచ్చేస్తున్నారు పాఠకులకు. ఇంతకుముందంటే రాసి, పెద్దవాళ్లకు చూపించి, సరిచేసుకుని, మళ్లీ ఫెయిర్ చేసి, కవర్ తీసుకుని పోస్ట్ చేసి ఎప్పుడొస్తుందా, ఎప్పుడొస్తుందా అని వెయ్యి కళ్లతో ఎదురుచూసే రోజులను దాటుకుని ఇంటర్‌నెట్ ముందుకొచ్చింది...ఈ మాధ్యమాన్ని ఉపయోగించుకుని ఎన్నో కొత్త గళాలు, కొత్త కొత్త కలాలు రాస్తున్నాయ్...చాలా కొత్త అంశాలను స్పృపిస్తున్నాయ్...ఆన్‌లైన్ పబ్లిషింగ్ చేస్తున్నాయ్...ఎవరి గోడ మీద వారి కవిత ప్రత్యక్షమౌతుంది...

నిరంతర స్రవంతి

24ఎక్స్7 గోడలన్నీ కవిత్వాలతో రంగులద్దుకుంటూనే ఉంటాయ్...పాఠకులు కూడా వాటిని చదివి తమ అభిప్రాయాలను వారితో పంచుకోవడం.. బాగుందంటే ఎందుకు బాగుందో, ఎక్కడ బాగుందో చెప్పడం..బాగోకపోతే ఏం మార్చుకోవాలో, ఎలాంటి శీర్షిక పెట్టాలో కూడా సూచిస్తున్నారు...ఇలా నిత్యం కవిత్వం ఆయా గోడలపై కవిత్వం జలపాతమై పొంగిపొర్లుతోంది...

ఎఫ్.బిలో ఎన్నో గ్రూపులు...

ఈ గ్రూపులు కవులకు, రచయితలకు ఎంతో మేలు చేస్తున్నాయనడంలో ఏమాత్రం సందేహం లేదు..వాటిల్లో కొన్ని...కవి సంగమం, అచ్చంగా తెలుగు, అక్షరాభరణం, సాహితీ మిత్రులు, ఆల్ ఇండియా తెలుగు జర్నల్ రైటర్స్ ఫెడరేషన్, కవిమిత్ర, కవిసమ్మేళనం, కవికులం, కవి సమయం, తెలుగు కవులు, భావ కవిత్వం, కవిత్వం, మోజాయిక్ లిటరరీ అసోసియేషన్ ఇవి ఎక్కువగా రచయితలను ప్రోత్సహిస్తున్నాయి...క్షణం కూడా విరామం లేకుండా కవులు తమ భావాల్ని అక్కడి గోడలపై పోస్ట్ చేస్తున్నారు.. ఇందులో ఎన్ని లైకులు వచ్చాయి..ఎంత మంది షేర్ చేశారు..ఎన్ని కామెంట్స్ వచ్చాయి వగైనా వాటి స్పందనలుగా స్వీకరిస్తు న్నారు..కొత్తగా రాస్తున్న వాళ్లంతా ఏదో ఒకటి రాసేయకుండా ఆలోచించుకుని ఆ పరిస్థితుల నుగుణంగా రాస్తున్నారు...

వాట్సాప్ గ్రూపులు...

అలాగే వాట్సాప్ గ్రూపుల విషయానికొస్తే.. తెలుగు పూలతోట, కళాస్రవంతి, అమరావతి పొయెట్స్ సింపోజియం, ఒక ప్రశాంత కవి సమూహం, అమరావతి సాహితీ మిత్రులు వంటి కొన్ని గ్రూపులు సాహిత్యాన్ని పెంచి పోషిస్తున్నాయ్..అలాగే తమ ప్రాంతాల పేర్లతో, కొంతమంది కవులు కలిసి ఒక సమూహాన్ని ఏర్పరుచుకోవడం...సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం వంటివి చేస్తున్నారు..

కొత్త పుంతలు

చెప్పాలంటే కొత్త సాహిత్యం కొత్త పుంతలు తొక్కుతోంది..సమాజాన్ని ఒక మార్పు దిశగా పయనిస్తోందని చెప్పొచ్చు..సామాజిక మాధ్యమాల ద్వారా కేవలం భావాలను ఇచ్చిపుచ్చుకునే అవకాశం మాత్రమే ఉంటుంది..కాని ఇలాంటి గ్రూపు సభ్యులంతా ఒకరినొకరు బయటకు కలుసుకుని తమ తమ అభిప్రాయాలను కలబోసుకుని సభలూ, సమావేశాలు నిర్వహిం చుకుంటున్నారు..అలా మనిషికి మనిషి బంధాన్ని అనుబంధాల్ని కూడా పెంచుకుంటున్నారని కూడా చెప్పొచ్చు. ఇంకా ఇలాంటి ఆన్‌లైన్ కవిత్వంతో పాటు ఆన్‌లైన్ పోటీలు కూడా బాగా నిర్వహిస్తున్నారు..రకరకాల పోటీలు..బెస్ట్ పోయెమ్స్ ఆఫ్ ది వీక్ అనే శీర్షికతో కవి సమ్మేళనం గ్రూపు అడ్మిన్ అక్షరమాలీ సురేశ్ ప్రతీ వారం ఒక పోటీ కూడా నిర్వహిస్తున్నారు. కవి సమ్మేళనం గ్రూపులో వారం మొత్తం వచ్చిన కవిత్వాన్ని ఒక దగ్గరకు చేర్చి కొందరు సీనియర్ రైటర్స్‌తో మూడు కవితలను ఎంపిక చేసి మిగతావారందరికీ ఒక మార్గనిర్దేశం చేస్తున్నారు. ఇలాంటి పోటీల ద్వారా ఎంఁరో తమ కవితలను ఇంకా ఇంకా బాగా రాయాలనే తపనతో ముందుకెళు తున్నారు. ఇది హర్షించదగ్గ విషయమే చెప్పాలి...అలాగే కవిత్వం ఒక భాషలోనే ఉంటే సరిపోదు... మిగతా భాషల్లోకి తర్జుమా చేస్తేనే దానికొక విలువ అనేది వస్తుంది..పద్మ కె.రాజ్ అనే ఒక నెటిజన్ బాగున్న కొన్ని కవితలను కన్నడంలోకి తర్జుమా చేసి వాటిని ఆయా గోడలపై పోస్ట్ చేయడమే కాక ఆయా రచయితలకు మెసేజ్ చేసి ఇంకా మంచి మంచి కవితలు రాసేందుకు ప్రోత్సహిస్తున్నారు. ఇలా సామాజిక మాధ్యమాలు అందరినీ కవిత్వం అనే ఒక తాటి పైకి తీసుకొచ్చింది..

వచ్చేదంతా మంచి సాహిత్యమేనా అంటే...

అవును కొందరు ఈ ప్రశ్నను వేస్తున్నారు...వచ్చేదంతా సాహిత్యమేనా అంటే ఎవరి భావాలు వారివి అనేవాళ్లూ లేకపోలేదు.. కొందరేమో వచ్చే సాహిత్యంలోంచి ఎంత మనం ఆస్వాదించాలి ఎంత పక్కన బెట్టాలో చూసుకుంటే చాలు..అందులోంచి కూడా కొంత మనకు బుర్రకు పదును పెట్టే ఏదో ఒక అంశం తారసపడుతుంది.దాన్ని ఒడిసిపట్టుకుంటే చాలా అంటున్నారు కొందరు నెటిజన్లు...అలాగే విమర్శ చేయనిదే మంచి సాహిత్యం అనేది బయటికి రాదంటున్నారు కొందరు. పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాలంటే ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలి...అలాగే మంచి కవిత్వం రావాలంటే సద్విమర్శలూ అవసరమే అంటున్నారు కొందరు..

ఇటీవల వస్తున్న సాహిత్యం నుంచి కొంత మంది భావాలు, వాళ్ల నిర్వచనాలు ఎలా ఉన్నాయో కొన్ని చూద్దాం...

అనిల్ డ్యానీ రాసిన ఒక కవిత " చుట్టూ అడవి ఉంటుంది " అనే కవిత నుంచి వాక్యాలు పరిశీలిస్తే

" కొన్ని కొన్ని సార్లు ఆకాశం నిన్ను భయపెడుతుంది
భూమి వెనక దాక్కో...
చప్పట్లు కొడితేనే, పెనుకేకలేస్తేనో ఎవరూ రారు...
నీ ఒక్కడివే కలకనేప్పుడు వాళ్లొచ్చి కనపడతారు..."

మనిషి ఒంటరితనాన్ని ఇందులో నిర్వచించారు. స్వార్థ సమయాల్లో ఎవరూ రారు అని చెప్పకనే చెప్పారు ఈ వ్యాక్యాల్లో...

అలాగే మరో యువ కవి సిద్దార్థ కట్టా...ఇతను రాసిన " నాన్న..చెమట చుక్క దేహం" కవితలోంచి కొన్ని వాక్యాలను పరిశీలిస్తే

"నీకెప్పుడన్నా కవిత్వం రాద్దామనిపిస్తే
నాన్న పేరో పదిసార్లు రాయి...
ఆ కాగితం ఎందుకు కవిత్వం కాదో చూద్దాం..

నాన్న గొప్పతనాన్ని చిన్న చిన్న పదాల్లో పెద్ద భావాన్ని పలికించాడు..

"నాకు తెలిసిన నాన్నంటే
చెమట చుక్క దేహం...
ఆకలే తెలియని శ్రామిక సమూహం"... అంటాడు

నాన్నకు ఎప్పుడూ ఆకలేయదు..పిల్లల ఆకలే తన ఆకలిగా భావిస్తాడు...ఎప్పుడూ కుటుంబం కోసం, పిల్లల కోసం పరితపిస్తూ శ్రమిస్తూనే ఉంటాడు. అందుకే నాన్న ఎప్పుడూ చెమట చుక్క దేహమే అంటూ తన భావాన్ని చక్కగా వర్ణిస్తాడు..

అలాగే మరో కవి "వైష్ణవిశ్రీ" ఒకానొక తన కవితలో ఇలా అంటారు...

" ఆ నది నదిలా లేదిప్పుడు
బిడ్డల ఆకలి తీర్చితీర్చి
రక్తపు చుక్క లేని స్తన్యంలా
మట్టి దేహాన్ని పట్టుకు వేళ్లాడుతోంది.."

మనుషుల అవసరాలకు ఒక నది ఎలా కనుమరుగయ్యిందో ఈ నాలుగు వాక్యాలతో అద్భుతంగా చిత్రీక పట్టారు..

అలాగే మరో కవి సునీత చొల్లేటి తన కవిత "నాన్న మంచోడే కాని" అనే కవితలో

"చీకటి దారాన్ని అల్లుకుని నిదరోతుంటే
అప్పుడు తెల్లారుతుంది నాన్నకు...
ఆ దారి నిండా విషప్పూలు చల్లుకుంటూ వస్తాడు
నిశ్శబ్దాన్ని నిద్రలేపుతూ అమ్మకు ఇంకో చిన్నాపిల్లాడిలా...
నాన్న ఎన్ని తిట్టినా
కళ్ల నిండా ముత్యాలను నింపుకున్న అమ్మ నవ్వేస్తుంది...
నువ్వే నా ఇంటి దేవత
అని నాన్న కలవరిస్తున్నాడు రాత్రంతా...
ఉదయాన్నే ఆరుద్ర పురుగంతా మెత్తని స్పర్శ ఆ చిన్ని నుదుటి మీద నాన్న ముద్దు...
నాన్న మంచోడే కాని..."

మందు తాగి ఏ అర్ధరాత్రో ఇంటికొచ్చే నాన్నని ఎన్ని తిట్టుకున్నా నాన్న నాన్నే అని సున్నితంగా వర్ణిస్తారు ఈ కవితలో..

ఇలా ఎన్నో మంచి కవితలు మన ఈ సామాజిక మాధ్యమాల్లో తరచూ పలకరిస్తుంటాయ్. మనసును పులకరింపజేస్తుంటాయ్...ఎన్నో గ్రూపులు వీటికి అండగా నిలబడుతున్నాయ్...మంచి కవిత్వం వచ్చేలా కృషి చేస్తున్నాయ్....చిక్కటి కవితలకు విశ్లేషణలు కూడా ఇవ్వడం మంచి సాంప్రదాయం..దీని వల్ల మిగతా కవులకు ఒక దారిని వేసినట్టే... మరిన్ని కలాలు, గళాలూ తమ ఉనికిని చాటుతూ మంచి కవిత్వాన్ని ప్రేక్ష పాఠకులను అలరించాలి...

– అమూల్య కప్పగంతు, విజయవాడ

అక్టోబరు 2న సచివాలయ వ్యవస్థ ప్రారంభం.. చరిత్రలో..!

రాజధాని వార్తలు, అనంతపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్టపరచాలన్న ప్రధాన ఉద్దేశంతో అక్టోబరు 2న ప్రారంభించనున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పటిష్టంగా అమలు చేసి ప్రజలకు సౌకర్యవం తమైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. గురువారం సచివాలయం నుంచి పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలక ృష్ణ ద్వివేది, కమిషనర్ గిరిజాశంకర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ విజయ్‌కుమార్‌తో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముందుగా సచివాలయ ఉద్యోగుల రాతపరీక్ష లు పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచినందుకు కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని రీతిలో మూడు నెలల పాలనలో 4 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మండలానికి ఓ గ్రామ సచివాలయం, మున్సిపాలిటీకి ఒక వార్డు సచివాలయాన్ని అక్టోబరు 2న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. అన్ని సౌకర్యాలతో గ్రామ, వార్డు సచివాలయాలు నవంబరు 15 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్నాలు అమల్లో ఎలాంటి లోపాలు లేకుండా జరిగేలా సచివాలయ వ్యవస్థ పనిచేయాలన్నారు.

రాజధాని వార్తలు, మంగళగిరి : మంగళగిరి ఆటోనగర్‌లో ప్రమాదకరమైన వేగంతో 'సరదాగా' తిరుగుతున్నామంటున్న కారు డ్రైవర్.

పీఎస్ఏ చట్టంతో ఫారూక్ అబ్దుల్లా నిర్బంధం

జమ్మూకశ్మీర్ లోని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఫారూక్ అబ్దుల్లాను ప్రజా భద్రత చట్టం (పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ – పీఎస్ఏ) కింద అరెస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫారూక్ అబ్దుల్లాను నిర్బంధించటానికి ఆయన ఇంటినే తాత్కాలిక జైలుగా పరిగణిస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు 80 ఏళ్ల వయసు దాటిన ఫారూక్‌ను ఆయన మూడంతస్తుల ఇంట్లోనే ఒక గదిలో నిర్బంధించారు.

శ్రీనగర్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫారూక్ అబ్దుల్లాను జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏను రద్దు చేసినప్పటి నుంచి అంటే ఆగస్టు5 నుంచే గృహనిర్బంధంలో ఉంచారు.అయితే, ఫారూక్ స్వేచ్ఛగా ఉన్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత నెలలో లోక్‌సభలో పేర్కొనటంతో ఆయన నిర్బంధం అంశం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఫారూక్ అబ్దుల్లాను కోర్టు ముందు హాజరుపరచాలంటూ మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం నాయకుడు వైగో సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారణకు రావటానికి కొద్ది గంటల ముందు ఫారూక్ అబ్దుల్లాను జమ్మూకశ్మీర్ ప్రజా భద్రత చట్టం కింద నిర్బంధించినట్లు వార్తలు వచ్చాయి.

ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫారూక్ అబ్దుల్లాను పీఎస్ఏ కింద నిర్బంధించటం భారత ప్రభుత్వం కశ్మీర్‌లో పాల్పడుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల పరంపరలో తాజా పర్వమని ఇది చట్టాన్ని దుర్వినియోగం చేయటమేనని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక ప్రకటనలో విమర్శించింది. **భారత ప్రభుత్వం క్రూరమైన చట్టాలను మారుస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. రాజకీయ అసమ్మతివాదులకు వ్యతిరేకంగా ఆ చట్టాలను ప్రయోగించటం కొనసాగించటం ప్రభుత్వం నిజాయితీగా లేదనటానికి నిదర్శనం"** అని వ్యాఖ్యానించింది. ఫారూక్‌ను ఇప్పుడిలా అరెస్ట్ చేయాలన్న నిర?యం పిరికిపంద ఆలోచన అని సీపీఐఎం నాయకుడు సీతారాం ఏచూరి విమర్శించారు. ఆయనను పీఎస్ఏ కింద అరెస్ట్ చేయటం ఏకపక్షం, అన్యాయం అని డీఎంకే అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ అభివర్ణించారు.కశ్మీర్ దిగ్బంధంలోకి వెళ్లి దాదాపు 50 రోజులు దాటిపోయింది. వేలాది మంది రాజకీయ నాయకులు, ఉద్యమకారులు, పాత్రికేయుల గొంతును అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు వ్యతిరేకంగా ఉండే ప్రభుత్వ నిర్బంధ చట్టాలతో అణచివేస్తూనే ఉన్నారు' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపించింది.

ప్రజా భద్రత చట్టం అంటే ఏమిటి ?

జమ్మూకశ్మీర్ ప్రజా భద్రత చట్టం (పీఎస్ఏ) ఫరూక్ అబ్దుల్లా తండ్రి షేక్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రభుత్వం 1978లో అమలులోకి తెచ్చింది.'రాష్ట్రంలో శాంతిభద్రతల ప్రయోజనార్థం' ఈ చట్టాన్ని రూపొందించారు. రక్షిత ప్రాంతాలు, నిషిద్ధ ప్రాంతాలను ప్రకటించటంతో పాటు మత సామరస్యాన్ని కాపాడటం కోసం పత్రాల పంపిణీని నిరోధించటం వంటి పలు నిబంధనలు ఉన్నాయి. ప్రధానంగా కలప దొంగ రవాణాను నియంత్రించటం కోసం అటువంటి పనులు చేసేవారిని నిర్బంధించటానికి ఇందులో విధివిధానాలను పొందుపరచారు.ఈ చట్టంలోని సెక్షన్ 8 కింద వ్యక్తులను నిర్బంధించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేయవచ్చు.ఎవరైనా ఒక వ్యక్తి రాష్ట్ర భద్రతకు కానీ, శాంతిభద్రతలకు కానీ విఘాతం కలిగించేలా ప్రవర్తించకుండా నిరోధించటానికి ఆ వ్యక్తిని నిర్బంధించాల్సిందిగా ఆదేశించవచ్చు. విదేశీయుల చట్టం అర్థ పరిధిలో విదేశీయులైన వ్యక్తులను నిర్బంధించటానికి ఆదేశించవచ్చు.'పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న ప్రాంతం'లో నివసిస్తున్న వ్యక్తి అయివుండి, సదరు వ్యక్తి సంచారాన్ని నియంత్రించటం లేదా ఆ వ్యక్తిని బహిష్కరించటం అవసరమైన పక్షంలో నిర్బంధించటానికి ఆదేశించవచ్చు. ఈ చట్టం కింద ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నిర్బంధించాల్సిందిగా ఆదేశించే అధికారాలు జిల్లా కలెక్టర్లు, వివిజనల్ కమిషనర్లకు కూడా ఉంటుంది.

చట్ట నిబంధనలు

ఈ చట్టంలోని సెక్షన్ 13(1) ప్రకారం నిర్బంధిస్తున్న వ్యక్తికి ఆ వ్యక్తిని ఎందుకు నిర్బంధిస్తున్నామనే కారణాలను తెలియజేయాలి. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(5) కింద హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కుకు అనుగుణంగా దరఖాస్తు చేసుకునేందకు వీలు కల్పించటానికి ఈ సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, ఇదే చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం సదరు వ్యక్తి అరెస్టుకు సంబంధించిన కారణాలను వెల్లడించటం ప్రజాప్రయోజనాలకు విరుద్ధమని అధికార యంత్రాంగం భావించినట్లయితే ఆ వివరాలను వెల్లడించాల్సిన అవసరం లేదు.

రాష్ట్ర భద్రతకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తిని ఈ చట్టం కింద గరిష్టంగా రెండేళ్ల పాటు విచారణ లేకుండా నిర్బంధించవచ్చు. ఒకవేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రవర్తన అయితే గరిష్టంగా 12 నెలల పాటు విచారణ లేకుండా నిర్బంధించవచ్చు.

మొదట 12 నెలలుగా ఉన్న ఈ గరిష్ట నిర్బంధ కాలాన్ని 2012లో చేపట్టిన సవరణ ద్వారా 'తొలుత మూడు నెలలు నిర్బంధం తర్వాత 12 నెలల వరకూ పొడిగించే అవకాశం'గా మార్చారు. అలాగే, 18 సంవత్సరాల వయసు నిండని భారత పౌరుడిని ఈ చట్టం కింద నిర్బంధించకూడదని కూడా సవరించారు. మామూలుగా అయితే పోలీసులు అరెస్ట్ చేసిన వ్యక్తులను 24 గంటల ముందు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచాల్సి ఉంటుంది. కానీ. పీఎస్ఏ చట్టం కింద నిర్బంధించిన వ్యక్తిని అలా హాజరుపరచాల్సిన అవసరం లేదు.లాగే, పోలీసులు అరెస్ట్ చేసిన వ్యక్తి బెయిలు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. పీఎస్ఏ కింద అరెస్టయిన వారికి ఆ హక్కు కూడా ఉండదు.

ఈ నిర్బంధాన్ని సవాల్ చేయవచ్చా ?

ఇటువంటి నిర్బంధ ఉత్తర్వులు జారీచేసిన తర్వాత నాలుగు వారాల లోపు ప్రభుత్వం ఈ కేసును హైకోర్టు ప్రస్తుత లేదా మాజీ జడ్జి సారథ్యంలోని సలహా బోర్డుకు పంపించాలి. ఆ బోర్డులో హైకోర్టు ప్రస్తుత లేదా మాజీ జడ్జీలు కానీ జడ్జీలుగా నియమించబడటానికి అర్హులైన వారు కానీ మరో ఇద్దరు సభ్యులు ఉంటారు.ఈ బోర్డు తన ముందుకు వచ్చిన నిర్బంధ ఉత్తర్వుల మీద ఎనిమిది వారాల్లోగా తన అభిప్రాయాన్ని చెప్పాల్సి ఉంటుంది. ముందస్తు నిర్బంధానికి తగినన్ని కారణాలు ఉన్నాయని ఈ బోర్డు అభిప్రాయపడినట్లయితే, ప్రభుత్వం తను సరిపోతుంది అనుకున్నంత కాలం – గరిష్ట కాల పరిమితికి లోబడి – ఆ వ్యక్తిని నిర్బంధంలో ఉంచవచ్చు.అయితే, నిర్బంధంలో ఉన్న వ్యక్తి ఈ

సలహా బోర్డు ముందు తన తరఫున వాదనలు వినిపించటానికి న్యాయవాదిని నియమించుకునే వెసులుబాటు లేదు. నిర్బంధానికి తగిన కారణాలు ఉన్నాయా అనేది ఈ బోర్డు స్వయంగా పరిశీలిస్తుంది. అలాగే, సలహా బోర్డు తన నివేదికను గోప్యంగా ఉంచాలని భావిస్తే, ఆ నివేదికను తనకు అందించాలని కోరే హక్కు కూడా నిర్బంధంలో ఉన్న వ్యక్తికి ఉండదు.ఈ చట్టం కింద ఎవరైనా ఒక వ్యక్తిని నిర్బంధించినపుడు దీనిని ఆర్టికల్ 266 కింద హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ద్వారా సవాల్ చేయవచ్చు. అయితే, ఇది కూడా విధానపరమైన ఉల్లంఘనలకు మాత్రమే పరిమితవుతుంది.

వైగో పిటిషన్ మీద సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ఫారూక్ అబ్దుల్లాను కోర్టు ముందు హాజరుపరచాలంటూ వైగో వేసిన పిటిషన్‌ను స్వీకరించిన సుప్రీంకోర్టు దీనికి జవాబు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, జమ్మూకశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీని మీద స్పందించటానికి సమయం కావాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోరారు. దీంతో విచారణను సెప్టెంబర్ 30వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.ఫారూక్ అబ్దుల్లా కుమారుడు, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, పీడీపీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ తదితరులు కూడా కశ్మీర్‌లో నిర్బంధాల్లోనే ఉన్నారు.

కాశ్మీరీయుల అగచాట్లు

కశ్మీరీలను ఆగ్రా జైలులో పెట్టిన ప్రభుత్వం.. తమవారిని కలుసుకునేందుకు బంధువులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

ఆ రోజు శుక్రవారం ఉదయం. ఆగ్రాలో ఉన్న వేడి వాతావరణం వల్ల కాస్త ఉక్కపోతగా ఉంది. అయితే, గాలి వీస్తుండటంతో కాస్త ఉపశమనంగా ఉంది.కశ్మీర్‌లో చల్లటి వాతావరణానికి అలవాటుపడిన పురుషులు, మహిళలు ఇక్కడి వేడి వాతావరణానికి ఇబ్బందిపడుతున్నారు.ఆగ్రా సెంట్రల్ జైలు గేటు బయట గంభీరమైన వాతావరణం కనిపిస్తోంది. అక్కడ ఉన్న ఒక పెద్ద వెయిటింగ్ హాల్‌లో కూర్చున్న ఆ కశ్మీరీలు జైలు శిక్ష అనుభవిస్తున్న తమ వారిని కలుసుకునేందుకు ఓపికగా ఎదురు చూస్తున్నారు. భద్రతా దళాలు లోయ నుంచి అనేక వందల మందిని తీసుకొచ్చి ఇక్కడ వివిధ జైళ్లలో పెట్టినట్లు మీడియా వర్గాలు చెబుతున్నాయి. అయితే, అధికారులు మాత్రం ఈ విషయంపై మాట్లాడటం లేదు.కశ్మీర్ నుంచి వచ్చిన దాదాపు 80 మందికిపైగా ప్రజలు భారీ భద్రత ఉన్న ఆ ఆగ్రా జైలు బయట వేచిచూస్తున్నారు.అక్కడున్న వెయిటింగ్ హాల్‌లో దుర్వాసన వస్తోంది. వాతావరణం కూడా వేడిగా ఉంది.'ఇక్కడ చాలా వేడిగా ఉంది. నేను ఇక్కడే చనిపోతానేమో" అని చొక్కాతో చెమట తుడుచుకుంటూ చిరునవ్వుతో ఓ కశ్మీరీ చెప్పారు.'నా పేరు అడగకండి. మేం ఇబ్బందుల్లో పడొచ్చు" అని అతను మీడియాను కోరారు.తన సోదరుడిని కలవడానికి ఆయన కశ్మీర్‌కు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుల్వామా నుంచి ఇక్కడికి వచ్చారు.'ఆగస్టు 4న రాత్రి భద్రతా దళాలు మా సోదరుడిని అదుపులోకి తీసుకున్నాయి. వారు రెండు,మూడు వాహనాలలో ఇంటికి వచ్చారు. ఆయనను ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పలేదు" అని ఆ కశ్మీరీ తెలిపారు.

అతన్ని ఎందుకు తీసుకెళ్లారో నాకు తెలియదు. రాళ్లు రువ్విన ఘటనలతో ఆయనకు సంబంధం లేదు. ఆయనొక డ్రైవర్. జమ్మూకశ్మీర్ ప్రత్యేక హోదాను తొలగించే ప్రకటన జరిగిన రోజు(ఆగస్టు5) కంటే ముందు రోజు ఆయనను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. మా సోదరుడిని తీసుకెళ్లిన మూడో రోజు మేం శ్రీనగర్‌లోని అధికారులను వాకబు చేశాం. చాలా ప్రయత్నాల తరువాత, అతన్ని ఆగ్రా తీసుకువచ్చినట్లు మాకు తెలిసింది" అని పుల్వామావాసి చెప్పారు.'నేను ఆగస్టు 28న ఆగ్రాకు వచ్చాను. స్థానిక ఎస్పీ నుంచి 'ధ్రువీకరణ లేఖ' తీసుకురావాలని మాకు చెప్పారు.లేఖ తీసుకురావడానికి నేను మళ్లీ పుల్వామాకు వెళ్లాను. ఇలా వెళ్లిరావడానికి నాకు వేల రూపాయలు ఖర్చు అయ్యింది" అని ఆయన తెలిపారు.'నా సోదరుడి వయసు 28, ఆయన ఎంఏ, బీఎడ్ చేశారు. ఇప్పుడు జైలు పాలవడంతో ఆయన డిగ్రీలన్నీ పనికిరాకుండా పోయాయి" అని చెబుతూ బాధపడ్డారు.

జైలుపాలైన శ్రీనగర్ వ్యాపారవేత్తను చూడటానికి ఆయన కుటుంబ సభ్యులు హాల్‌లో వేచిచూస్తున్నారు. ఆయన భార్య ఏడుస్తున్న తన బిడ్డను ఓదార్చుతోంది. టీనేజ్‌లో ఉన్న మరో కొడుకు చుట్టుపక్కల చూస్తున్నాడు.

రోజూకూలీ అబ్దుల్ ఘనీ

రోజు కూలీగా పనిచేసే అబ్దుల్ ఘని తన వారిని కలుసుకోడానికి కుల్గాం నుంచి ఢిల్లీకి రైలులో వచ్చి, అక్కడి నుంచి బస్సులో ఆగ్రాకు వచ్చారు. ఆయన కొడుకు, మేనల్లుడు జైలులో ఉన్నారు. కశ్మీర్ నుంచి తీసుకురావాల్సిన ధ్రువీకరణ పత్రాలను ఆయన వెంటతెచ్చుకోలేదు. దీంతో ఆయన ఆందోళనగా కనిపిస్తున్నారు.

ఆగ్రా రావడానికి ఆయనకు ఇప్పటికే రూ. పదివేలు ఖర్చు అయ్యింది. మళ్లీ వెళ్లిరావాలంటే ఆయనపై చాలా భారం పడుతుంది.ఆ పత్రాలను తీసుకరావాలని నాకు తెలియదు. తెల్లవారుజామున రెండు గంటలకు మా వాళ్లను తీసుకెళ్లారు. ఆ సమయంలో వారు నిద్రలో ఉన్నారు" అని ఆయన చెప్పారు.

వారిని ఎందుకు తీసుకెళుతున్నారో మాకు చెప్పలేదు. వాళ్లు ఎప్పుడూ రాళ్లు రువ్వలేదు" అని పేర్కొన్నారు.

కొన్ని గంటల తర్వాత జైలులో ఉన్నవారిని కలుసుకునేందుకు గేటు తెరిచారు. అక్కడికి వచ్చిన కశ్మీరీలందరూ తాజా యాపిల్స్‌ను వెంటతీసుకొచ్చారు.

అబ్దుల్ ఘని తన వారిని కలుసుకోడానికి అధికారులను వేడుకుంటున్నారు. ఆయన ఆధార్ కార్డును పరిశీలించిన అనంతరం అధికారులు ఆయనకు అనుమతిచ్చారు.'మేం వీలైనన్ని ఎక్కువ అభ్యర్థనలను అంగీకరించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆధార్ కార్డు చూపితే లోపలి వెళ్లేందుకు అనుమతిస్తున్నాం" అని జైలు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.ఒక గంట దాటిన తర్వాత, తన కుమారుడు, మేనల్లుడిని కలిసిన ఆనందంతో ఘని బయటకు వచ్చారు.

ఆయన మాతో మాట్లాడుతూ నా కొడుకు బాధపడుతున్నాడు. ఇంటి దగ్గర అంతా బాగానే ఉందని చెప్పాను. ఇన్నాళ్లు తను ఎక్కడున్నాడోనని బాధపడ్డాను. దేవుడి దయ వల్ల అతడ్ని కలుసుకోగలిగాను" అని చెప్పారు.

మధ్యాహ్నం 4 గంటల సమయంలో జైలు గేటు వద్ద ఓ మహిళ, మరో వ్యక్తి పచార్లు చేస్తున్నారు. అప్పుడు వెయిటింగ్ హాల్ ఖాళీగా ఉంది.వాళ్లు బారాముల్లాకు చెందినవారు. శ్రీనగర్ నుంచి విమానంలో ఢిల్లీకి వచ్చి అక్కడి నుంచి అద్దె కారులో ఆగ్రా వచ్చారు.అధికారులను అభ్యర్థించడంతో తమవారిని కలుసుకునేందుకు వారికి 20 నిమిషాల సమయం ఇచ్చారు.

'కాస్త ముందుగా వచ్చిఉంటే మా వాళ్లను కలుసుకోడానికి 40 నిమిషాల సమయం ఇచ్చేవారిమని జైలు అధికారులు చెప్పారు" అని తారిఖ్ అహ్మద్ ధర్ చెప్పారు.సోదరుడిని కలుసుకోడానికి ఆయన ఇక్కడికి వచ్చారు.'సందర్శకులకు మంగళ, శుక్రవారాల్లో అనుమతి ఉంది. తారిఖ్ తన వాళ్లను మళ్లీ కలుసుకోవాలంటే ఇంకా నాలుగు రోజులు ఆగ్రాలోనే వేచి ఉండాలి" అని జైలు అధికారి తెలిపారు.

– (బీబీసీ సౌజన్యంతో)

సూపర్ స్టార్ రణ్వీర్ సింగ్

ఒక మంచి నటుడిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకొని సూపర్ స్టార్ గా ఎదిగిన రణ్వీర్ సింగ్ యొక్క కథ చాలా మందికి ఆదర్శవంతమైనది. ఎనిమిది సంవత్సరాల్లోనే వరుస హిట్ల తో చెలరేగుతూ, దేశమంతటా ప్రభంజనం సృష్టిస్తున్న ఏకైక నటుడిగా

పేరొందాడు రణ్వీర్ సింగ్. బ్యాండ్ బాజా బారాత్, రామ్ లీలా, బాజీరావు మస్తానీ, పద్మావత్, గల్లీ బాయ్ లాంటి అపురూపమైన చిత్రాలలో గుర్తుండిపోయే పాత్రలు పోషించి, రణ్వీర్ సింగ్ జనాల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఇది కాకుండా, 2020 లో పలు ప్రతిష్టాత్మకమైన చిత్రాల్లో ఈ యువ నటుడు కనపడనున్నాడు. కబీర్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్న 83, యాష్ రాజ్ ఫిలిమ్స్ చే నిర్మితవుతున్న జయేష్ భాయ్ జోర్దార్, కరణ్ జోహార్ స్వీయంగా నిర్మిస్తూ దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్న తఖ్త్ లాంటి భారీ బడ్జెట్ చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులకు ఇంకా చేరువయ్యే ప్రయత్నం లో ఉన్నాడు. కానీ బాలీవుడ్ లో నటించే అవకాశాలు లేక పని కోసం పరితపించే రోజుల్ని నెమరువేసుకోవడమే తన పెదవులపై ఒక చిరునవ్వుని చిగురించేలా చేస్తోందని చెప్పుకొస్తున్నాడు రణ్వీర్ సింగ్.

"నాకు జీవిత పాఠాలు నేర్పిన రోజులు అవే. ఇప్పుడేదో నా వైపు గాలి వీస్తోంది కానీ, ఒకానొక కాలం లో ఈ కీర్తి ప్రతిష్టలు నాకుండేవి కావు . ఆత్మ స్థైర్యం కోల్పోయి నాకు ఎప్పటికన్నా ఒక వేషం దొరకతుందా అని తపించిన రోజులవి. చాలా కష్టాలు అనుభవించే ఈ స్థాయికి రాగలిగాను. ఎన్నో అనుభవాలు, అవమానాలు, అపజయాలు దాటుకుంటూ, నన్ను నేను వెతుక్కుంటూ, సినీ పరిశ్రమలో ఒక స్థానాన్ని సంపాదించుకోగలిగాను," అని పేర్కొన్నాడు రణ్వీర్.

తన జీవిత సూత్రాల గురించి వివరిస్తూ, రణ్వీర్ ఇలా అన్నాడు. "నేను రెండు విషయాలు ఎప్పటికీ గుర్తుపెట్టుకున్నాను. నాకు నటన పై పిచ్చి ఉండి ఈ పరిశ్రమకు వచ్చాను గాని, ఎదో పేరు ప్రఖ్యాతలు, డబ్బులు సంపాదించాలనే ధ్యేయంతో మాత్రం రాలేదు. నా సామర్థ్యం పై నాకున్న నమ్మకాన్ని నేను ఎప్పుడు కోల్పోలేదు. నేను ఎంచుకున్న దారి లో పయనిస్తూ నాకు వచ్చిన అవకాశాలని సద్వినియోగం చేసుకుంటూ ముందుకొచ్చాను. ఈ విషయంలో నేను ఇప్పటికీ మారలేదు."

లైంగిక వేధింపులపై స్పందించిన మహిళ కమిషన్ : పద్మ

రాజధాని వార్తలు, విజయవాడ : మచిలీపట్నంలోని సారా గ్రేస్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై మహిళా కమిషన్ స్పందించింది. కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కాలేజీని సందర్శించారు. ఈ క్రమంలో విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించిన ఆమె..ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో సహా ఇతరులెవరినీ కమిషన్ ఈ కార్యక్రమానికి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థినులతో సమావేశమైన వాసిరెడ్డి పద్మ కళాశాల కరస్పాండెంట్ తీరుతెన్నుల గురించి ఆరా తీశారు.

రాజధాని క్లాసిఫైడ్స్

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్‌ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు, పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హోమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్ రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెన్ ఫ్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
ఐఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్‌యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగాని కిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లుఅమ్మబడును.
ఫోన్ : 9640811333

మంగళగిరి, అరుణోదయ హెచ్.పి. గ్యాస్ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683,

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్ : 7893187172

విజయవాడ
స్మ్యాఫేస్ కీనిక్, డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరీత్యా చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699

http://rajadhanivartalu.com

RAJADHANI GUIDE
AMARAVATI
From Rajadhani Vartalu
9440662699

మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో సూపర్‌స్పెషాలిటీ వార్డులో వేచి ఉన్న రోగులు. అత్యంత ఆధునిక సదుపాయాలతో ఉన్న కార్టియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ విభాగాలో చికిత్సలను పొందేందుకు ఎంతో మంది చుట్టుప్రక్కల గ్రామాల నుండి వస్తున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com